మెడీ కథ

**మా బుజ్జి బాబాయ్ భలే విలక్షణంగా వుంటాడు. ఆయన విశిష్ట లక్షణాలు మళ్లీ వర్ణించ సం ఎందుకుగాని ఇలాగే ముందుకు సాగిపోతే మీకే అర్థమవుతాయ్.**

# పెళ్లికొడుకు నచ్చాడు



**ఆరోజు పదకొండు** గంటలకల్లా ఆఫీసు వచ్చి **కూర్చున్నాడు.** అమీర్‌పేటలో ఎక్కడో ళ్లికొ **డుకు ఉన్నాట్ట.** వాళ్లింటికి పోయి అతన్నీ, అతని **తల్లిదండ్రుల్నీ** పెళ్లిచూపులకు ఆహ్వాని ాలి. **అదీ సంగతి.** చెప్పటం మరిచా! మా బా యికి **ఒక అబ్బాయ్,** ఒక అమ్మాయ్. ఇద్దరు చదు **వులు** పూర్తిచేసుకుని ఉద్యోగాలు సంపాద ుకు న్నారు. అమ్మాయ్‌కి పెళ్లి చెయ్యాలని మ బుజ్జి **బాబాయ్** ఇప్పటికి అక్షరాలా యాభై, అ పైనే **సంబంధాలు** చూశాడు కాని పెళ్లికొడుకు మా **బాబాయ్**‌కి నచ్చడం లేదు. తనలాగే తన క ియే **అల్లుడికీ** విలక్షణమైన వ్యక్తిత్వం వుండాల ాడు **మరి!**

ఇక తప్పదని ఆఫ్‌డే సి.ఎల్ పడేసి పన్నె మన్న రకు అమీర్‌పేటకు బయల్దేరాం. అబిడ్స్ ప్రులో పటాన్‌చెరువు పోయే బస్సు కన్పించింది. ఎక్కి కూర్చున్నాం.

లక్డీకాపూల్‌లో బస్ పూర్తిగా జనంతో డిపో యింది. గాలి కూడా చొరబడలేనంతగా కి రిసి పోయారు. విండో పక్కనే కూర్చున్న మో ఎండంతా నాకే తగుల్తోంది.

ఎట్టకేలకు అమీర్‌పేటొచ్చింది. '' లే బాబాయ్. దిగుదాం'' అంటూ లేవబో ాను తేలిగ్గా ఊపిరి పీల్చుకుంటూ. '' ార్చో కూర్చో'' అన్నాడు మా బుజ్జి బాబాయ్. కను మానం వచ్చింది. పెళ్లికొడుకుది అమీర ేటని తప్పుగా విన్నానా అన్పించింది. అందుకే '' ేంటి బాబాయ్. పెళ్లికొడుకు ఇల్లు అమీర్‌పేట క ా'' అని అడిగాను.

''అవునులేవోయ్. కాని కొంచెం ల్లగా మాట్లాడు. పక్కన చూడు వీడెవడో లక్డీ ప్రూల్ స్టేజీ నుంచి మన పక్కనే నిల్చుని గోతికాడ ాలా మనమెప్పుడు దిగుతామా, తనెప్పుడు కూర్చుందామా అని ఎలా చూస్తున్నాడో. మనం అలా దిగగానే వీడు ఇలా ఈ సీటు కాస్తా ఆక్రమించెయ్యడూ'' అన్నాడు.

అయోమయంగా అయిపోయింది నాకు. ''అతను కూర్చుంటే మనకేమైంది బాబాయ్. అయినా మన స్టేజీ వచ్చేసింది కదా! మనం దిగిపోయాక ఈ సీట్లో ఎవరు కూర్చుంటే మనకేం?'' అన్నాను.

''నోర్మూసుకోవోయ్. వాణ్నొదిలేసినా ఇంత మంది మనముందు నిలువు కాళ్లమీద ఒంటిచేత్తో వేలాడుతోంటే మనం మారాజుల్లా సీట్లలో కూర్చుంటే మా మజాగా లేదూ! అయినా నాదగ్గర జనరల్ బస్‌పాసుంది. నీదగ్గర ఎన్జీవో పాసుంది. ఇక మన సొమ్మేం పోతుంది ఎంతసేపు కూర్చున్నా'' అని కసిరేశాడు మా బుజ్జి బాబాయ్.

మా బాబాయ్‌ది మొండిపట్టు. తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లనే రకం. ఎంత వాదించినా నోరు నొప్పి తెచ్చుకోవడం తప్ప నెగ్గలేం. మనం అనుకున్నది ఎంత సబబైనా చెయ్యలేం. అందుకే నోర్మూసుకుని అలా వుండిపోయాను.

చివరకు బస్సు పటాన్‌చెరువు చేరాక బస్సంతా ఖాళీ అయిపోయింది. అప్పుడు దిగాడు బాబాయ్. నీరసంగా అనుసరించాను నేనూ.

మళ్లీ అక్కడ వెనక్కి అంటే కోఠికి బయల్దేరుతున్న బస్సెక్కాం. అదృష్టవశాత్తూ అది అమీర్‌పేటలో మేం దిగేవరకూ ఖాళీగానే వుంది. లేకపోతే మళ్లీ కోఠీ పోవాల్సొచ్చేది మా బుజ్జి బాబాయ్ సైత్యమా అని!

అమీర్‌పేటలో పెళ్లిసంబంధం వాళ్లిల్లు తేలిగ్గానే దొరికింది. వాళ్లని పెళ్లి చూపులకు రమ్మని ఆహ్వానించి, గుమ్మం దాటి బయటకొచ్చాక పెళ్లికొడుకు తండ్రి ''మంచినీళ్లు తాగుతారా?'' అని గాడు.

''బాబాయ్ సంగతేమోగాని నాకు మాత్రం మహా దాహంగా వుంది. ''ఇవ్వండి'' అని నేను అవబోతుండగానే ఆయన ''తాగాలనుకుంటే మా ఇంటి పక్కన కూల్‌డ్రింక్ షాపులో రెండు సోడాలు కొనుక్కు తాగేయండి. నాపేరు చెప్తే కాస్త మంచినీళ్లతో చేసిన సోడాలే ఇస్తాడు'' అన్నాడు మా ముఖాల మీదే భళ్లున తలుపులు మూస్తూ.

నాకెందుకో ఈయన మా బుజ్జి బాబాయికి నచ్చుతాడనే అన్పించింది. తర్వాత అది కర్రెక్టే అయింది కూడా!

ఆయన చెప్పినట్టే కూల్‌డ్రింక్ షాపులో వన్‌బై టూ సోడా తాగి బస్‌స్టాపులోకొచ్చి నిల్చున్నాక అన్నాడు మా బుజ్జి బాబాయ్. ''పెళ్లికొడుకు తండ్రి నాకు నచ్చాడోయ్. ఇక పెళ్లికొడుకునే చూడాలి'' అని.

అనేసి అటు చివర ఒకాయన పేపర్ చదువుతోంటే అటు వెళ్లాడు. నేను బస్ కోసం ఎదురు చూస్తూనే బాబాయ్‌ని గమనిస్తున్నాను.

అవతలాయన పేపరు పూర్తిగా తెరిచి చదువుతున్నాడు. మా బుజ్జి బాబాయ్ ఆయన తల పక్కనే తల దూర్చి తనూ చదువుతున్నాడు. ఓ నిమిషమయ్యాక అతను పేజీ తిప్పబోయాడు. బాబాయ్ కస్సుమన్నాడు. ''అదేంటయ్యా నేను చదవకుండానే అలా పేజీ తిప్పేస్తావు. బొత్తిగా మంచీ మర్యాదా లేవూ?'' అంటూ.

పాపం అతను బిక్కచచ్చిపోయి తన ప్రయత్నం విరమించుకున్నాడు. రెండు నిమిషాలయ్యాక బాబాయి క్షుణ్ణంగా చదివేసి పేజీ తిప్పమన్నాక తిప్పాడు. ఈసారి బాబాయే ముందు చదివేసినట్టున్నాడు. ''ఇక ఆరోపేజీ తిప్పవయ్యా స్వామీ! ఇక్కడ ఈ న్యూసు మిగతాభాగం ఆరోపేజీలో అని వ్రాసి చచ్చాడు'' అన్నాడు.

వెర్రిముఖం వేసుకు చూశాడతగాడు. ఆ తర్వాత పేపరు మొత్తం మా బాబాయి చేతికిచ్చేసి ''ముందు మీరే చదివివ్వండి మాస్టారూ'' అన్నాడు దీనంగా.

బాబాయ్ విసురుగా ఆ పేపరుని తిరిగి అతని చేతుల్లోనే పెట్టేసి ''అదే మరి. ఎవరన్నా పట్టుకుంటే తప్ప, పేపరు నా చేతిలో వుంటే నాకు చదవబుద్ధెయ్యదు. అందుకేగా నేను పేపరు కొనందీ'' అని నా పక్కకు వచ్చేశాడు.


పాపం అతగాడు మళ్లీ పేపరు తెరిస్తే ఒట్టు. చక్కగా మడిచేసి బ్యాగ్‌లో కూరేశాడు వెంటనే.

ఎండ మండిపోతోంది. పైగా ఆ స్టేజీలో పైన షెల్టరు కూడా లేదు. బుజ్జి బాబాయ్ అలా ఎండలో నా పక్కన రెండు నిమిషాలు నిల్చున్నాక ఎందుకో వెనక్కి చూశాడు. వెనక బాబాయి నీడ

**కొస్తే భారీగానే పడుతోంది ఆయన** ‹ వంలాగే. ఆ
**నీడలో ఒకాయన విల్పుని సేద** వ్చుకుంటు
**న్నాడు.**

**అంతే. బాబాయికి** కోపం వచ్చే‹ ది. తిన్నగా
**వెళ్లి అతనితో** దెబ్బలాడేసుకున్నా ం. ''నేను
**ఎండలో మాడిపోతా** వుంటే నువ్వే ంయ్యా నా
**నీడలో ఎంజాయ్** చేస్తున్నావ్'' అం‹ ా.

**అతను** ఏమీ అర్థం కాక తెల్లమ‹ ం వేస్కుని
**చూస్తుండగానే** దిల్‌సుక్‌నగర్ డిపో ‹ స్చేసింది.
**అదృష్టవశాత్తూ** దాని చివరి స్టేజీ ల్‌సుక్‌నగరే.
**వెక్కిరించాం** ఇద్దరమూ.





మర్నాడే పెళ్లిచూపులు. పెళ్లికొ‹ సు ఒక్కడే వచ్చాడు. బస్‌స్టాపు నుంచి కాస్త ల ‹ లికి అంటే కిలోమీటరున్నర లోపలకు వుంటు‹ మా బుజ్జి బాబాయ్ ఇల్లు. అందుకే బస్‌స్టాపు న‹ చి రిక్షాలో వచ్చాడతను.

రావడం రావడం రిక్షా కూడా ‹ క్కు పంప

కుండా అమ్మాయిని చూపించెయ్యమన్నాడు. అమ్మాయిని తీసుకురాగానే నఖశిఖపర్యంతం చూసేసి మళ్లీ ఇంట్లోంచి బయటకు వచ్చేసి నేరుగా రిక్షావాడి దగ్గరకెళ్లిపోయాడు.

ముఖ్యంగా నాకేమీ అర్థం కాలేదు. నేనూ, మా బాబాయీ, మా

బాబాయి కొడుకూ అతన్ని అనుసరించి రిక్షా దగ్గరికొచ్చాం.

రిక్షావాడితో గొడవ పడుతున్నాడు పెళ్లికొడుకు.

మాకు తెల్సిందేమిటంటే రిక్షా అతను అయిదు రూపాయలడుగుతున్నాడు. పెళ్లికొడుకు మూడు రూపాయలే ఇస్తానంటున్నాడు. అది కుదరదంటున్నాడు రిక్షా అతను.

''సర్లే. అలా అయితే నీ రిక్షా నాకక్కర్లేదు. నేనెక్కడ ఎక్కానో అక్కడే దింపెయ్ నన్ను. అప్పుడు చెల్లుకి చెల్లు కాబట్టి నువ్వూ డబ్బులడగక్కర్లేదు. నేనూ ఇవ్వక్కర్లేదు. తర్వాత మరో రిక్షాలో వస్తాను నేను మూడ్రూపాయలకే'' అన్నాడు ఫైనల్ ఆర్గ్యుమెంటుగా పెళ్లికొడుకు.

మా సంగతెందుకుగాని రిక్షా అతను ఈ వాదన విని అవాక్కైపోయినట్టు అతని ముఖమే చెప్తోంది.

చివరకు ఆ ఆర్గ్యుమెంటుకు ఎదురు వాదన చెయ్యలేక రిక్షా అతను ఆ మూడు రూపాయలే తీసుకుని వెళ్లిపోయాడు.

విజయగర్వంతో పెళ్లికొడుకు తిరిగి లోపలకు వస్తుండగా మా బుజ్జి బాబాయ్ అడిగాడు. ''ఒకవేళ నీ వాదనతోనే ఆ రిక్షా అతను ఏకీభవించి మళ్లీ నిన్ను ఆ బస్‌స్టాపులోనే దింపేస్తే ఏం చేసేవాడివబ్బాయ్?'' అని.

మేమంతా కూడా కుతూహలంగా అతని వంక చూశాం.

''ఆ ఏముంది. ఎలాగూ పిల్లను చూసేశాను. పనైపోయింది గదా! అట్నించటే ఇంటికి వెళ్లిపోయుండేవాడ్ని. అది సరేకాని ఇక స్వీట్లు పట్రండి.. చూడండి.. మా అమ్మా నాన్నా రాలేదని వాళ్లవంతు స్వీట్లు దాచుకునేరు. అవి కూడా పాక్ చేసి ఇచ్చేస్తే నే పట్టుకుపోతా'' అన్నాడతగాడు.

మా బుజ్జి బాబాయ్ ముఖం వికసించింది. ''స్వీట్లు పట్రండి అల్లుడిగారికి'' అని హై పిచ్‌లో అరిచాడు. అంటే ఈ పెళ్లికొడుకు నచ్చేశాడని మీకూ అర్థమైపోయింది గదా! ♣

**కట్నేని వేంకట కృష్ణారావు**